మహిళల ఆర్థికాభివద్ధే ప్రభుత్వ ధ్యేయం

- 591 సంఘాలకు రూ.5.12 కోట్ల నిధుల మెగా చెక్ అందజేత
- సేవకు మారుపేరుగా వలంటీర్లు
- మదనపల్లి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్



వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును అందజేస్తున్న నిసార్ అహ్మద్

నిమ్మనపల్లె : ద్వాక్రా మహిళల ఆర్థికాభివద్ధే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని మదనపల్లి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ అన్నారు. శనివారం నిమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) మైదానంలో నిర్వహించిన వైయస్సార్ ఆసరా నాలుగవ విడత నిధుల పంపిణీ, వలంటీర్లకు వందనం, కార్యక్రమానికి ఏపీఎండీసీ రాష్ట్ర చైర్మన్ షమీం అస్లాం, మాజీ ఎమ్మెల్సీ బి నరేష్ కుమార్ రెడ్డి, ఎంపీపీ నరసింహులు, మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డిలతో కలసి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ద్వాక్రా మహిళలతో కలసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్క చెల్లెమ్మల అభివద్ధికి అన్ని విధాల అండగా నిలుస్తున్నారన్నారు. అన్ని పదవులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ద్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని మోసం చేశారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ద్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను మాఫీ చేసి నాలుగు విడతలలో వారికి అందజేశారన్నారు. మహిళల పేరుపై రాష్ట్రంలో 35 లక్షల మందికి ఇంటి పట్టాలు అందజేసి, వారికి సొంతింటి భాగ్యం కల్పించారన్నారు. మహిళల ఉన్నతి కోసం అనుక్షణం సీఎం పాటు పడుతున్నారన్నారు. మండలంలోని 591 స్వయం సహాయక సంఘాలలోని 5202 మంది సభ్యులకు రూ.5,12,86,592 కోట్ల ను అందించడం జరిగిందని అన్నారు.

సేవకు మారుపేరుగా గ్రామ వలంటీర్లు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలు లబ్ధిదారులకు అందించటానికి వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. వారి ఆశయం మేరకు వలంటీర్లు అద్భుతంగా పనిచేస్తూ, సేవకు మారుపేరుగా మారారని అన్నారు. ప్రజలకు సేవలు అందిస్తూ దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచారన్నారు . గత ప్రభుత్వాల హయాంలో సంక్షేమపథకం పొందాలంటే కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతూ, జన్మభూమి కమిటీలలోని నాయకులకు ముడుపులు చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, వలంటీర్ వ్యవస్థ ద్వారా నేడు నేరుగా అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను అందించేలా కృషి చేస్తున్నారన్నారు. మండల పరిధిలో 167 మంది వలంటీర్లు పనిచేస్తుండగా, తవళం గ్రామానికి చెందిన వలంటీరు బి.శశికళ కు సేవ వజ్రా పురస్కారం, నిమ్మనపల్లి 2 ఎం. సౌజన్య , రెడ్డివారిపల్లె 1 సి.గీత , సామర్లకోట వారి పల్లె బి.గౌతమి, తవళం జి.సుకన్య లకు సేవా రత్న పురస్కారాలు, 161 మందివలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలను అందించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చంద్రబాబు నాయుడు అండ్ కో మాయ మాటలు చెప్పి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ సదాశివరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్‌బికే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు గార బురుజు రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు జయప్రకాశ్ రెడ్డి, సుజాత, ఎంపీడీవో మైథిలి, ఏపిఎం రజనీకుమారి, సర్పంచులు, ఎంపీటీసీలు, సంఘమిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మహిళలకే ప్రాధాన్యత

మదనపల్లె : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో వారినే భాగస్వామ్యులను చేయడం జరుగుతోందని నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక జెడ్పీహైస్కూల్‌లో ఎంపీపీ రెడ్డెమ్మ అధ్యక్షతన మండలంలోని స్వయంసహాయక సంఘాలకు నాలుగో విడత వైఎస్సార్ ఆసరా నిధుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిసార్‌అహ్మద్ మాట్లాడుతూ...వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జగనన్న విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తున్నారన్నారు. నాడు-నేడు పథకంలో భాగంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారడమే కాకుండా, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సాధికారతకు, స్వావలంబనకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న యుద్ధంలో మహిళలందరూ జగనన్న పక్షాన నిలబడి, వైఎస్సార్ సీపీని అధికారంలోకి తెచ్చేందుకు శ్రమించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, వెలుగుచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టిశ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, ఆర్‌బీకే చైర్మన్ కత్తిరాజు, వైస్ ఎంపీపీ నందినితాజ్, నాగరాజారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీజనార్దనస్వామి రథోత్సవం


లక్ష్మీజనార్దనస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

రామసముద్రం : మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీ జనార్దనస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి రథోత్సవం లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు పార్థసారథి బట్టర్, కులశేఖర్‌బట్టర్‌లు తీర్థప్రసాదాలు అందజేశారు. బ్రాహ్మణ భక్తులకు తిన్నిలిస్వామి అన్నదానం చేయగా, మిగతా భక్తులకు శ్రీకృష్ణ దేవరాయల సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారికి పూలంగిసేవ, ఊంజల్‌సేవ నిర్వహించి పురవీధుల్లో ఊరేగించారు. రాత్రి ఆలయం వద్ద పౌరాణిక నాటకం నిర్వహించారు.

హెచ్‌ఐవీ బాధితులపై వివక్ష తగదు


హెచ్‌ఐవీ నివారణపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

తంబళ్లపల్లె : హెచ్‌ఐవీ బాధితుల పట్ల వివక్ష తగదని స్థానిక సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరామయ్య అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని సర్కిల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నటరాజ కళాజాత బృందంలో వీధినాటకాల ద్వారా హెచ్‌ఐవి, ఎయిడ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో హెచ్‌ఐవి పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. బాధితులకు ఏఆర్‌టి కేంద్రాల్లో ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్టీఫెన్, ఐసిటీసీ కౌన్సిలర్ చంద్రమోహన్, ఎల్‌టి బాలాజీ, కృషి సంస్థ ప్రతినిధులు జగదీష్, సావిత్రి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దేవరెద్దుకు పూజలు


దేవరెద్దుకు పూజలు చేస్తున్న భక్తులు

కేవీపల్లె : మండలంలోని నూతనకాల్వ పంచాయతీ గుట్టలపై గ్రామంలో దేవరెద్దుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గుట్టలపై గ్రామంలో గుండ్లూరువారి కుటుంబానికి సంబంధించి మూడోతరం దేవరెద్దును 9 నెలల క్రితం గుర్తించడం జరిగింది. అప్పటి నుంచి పురాతన ఆచారాల ప్రకారం పూజలు నిర్వహిస్తూ వచ్చారు. శనివారం దేవరెద్దుకు మొగుతాడు కట్టే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లనగ్రోవి, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామంలో దేవరెద్దును ఊరేగింపు చేపట్టారు. మంగళహారతులతో భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో గుండ్లూరి వెంకటస్వామి, జి. వెంకటనాగులు, జి. వీరభద్ర, శాంతి రమేష్, మల్లికార్జున, వినాయక, నాగార్జున, నాగరాజ, బాబు రాజన్న, దేవరెద్దు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతం


సత్యనారాయణస్వామి వ్రతం చేస్తున్న దృశ్యం

పీలేరు : మాఘమాసం పౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక సదుం మార్గంలోని వీరాంజనేయస్వామి దేవస్థానములో సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, నవగ్రహ పూజ, అష్ట దిక్పాలక పూజ, పంచపాలక పూజ, పంచామృతాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు రాజుస్వామి ఆధ్వర్యంలో పౌరోహితులు కిరణ్‌కుమార్‌శర్మచే వ్రతం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముద్దు కృష్ణయ్య, హరినాథరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జయరామిరెడ్డి, శ్రీనివాసులు, స్వరూప్‌రెడ్డి, కాశీనాథ్ భవాని, లలితాకిరణ్, స్వరూప్‌రెడ్డి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి


జడ్జి బంగ్లాను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమ్‌రావు


తంబళ్లపల్లె : న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమ్‌రావు అన్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో రూ. కోటి అంచనా ఖర్చుతో నిర్మించిన జడ్జి బంగళా భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణానికి సహకరించిన బార్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.గతంలో ఇక్కడ పని చేసిన న్యాయమూర్తులు హైకోర్టు జడ్జిలుగా ఉన్నత స్థానానికి వెళ్లిన సందర్భాలను గుర్తు చేశారు. జిల్లాలోనే తంబళ్లపల్లె బార్ అసోసియేషన్ సభ్యులు సహకారం మరువురానిదన్నారు. అలాగే బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయమూర్తులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి శిరీష్, జిల్లా లీగల్‌సెల్ సెక్రటరీ కరుణకుమార్, మదనపల్లె అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి అసీఫా సుల్తానా, ఉమర్‌ఫారూక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు సిద్దాలింగారెడ్డి, హసన్‌వల్లి, అరుణ్‌కుమార్, ఎస్.ఐ శివకుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీకి రూ. 3.20 లక్షల ఆదాయం


వేలం నిర్వహిస్తున్న అధికారులు

పీలేరు : పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ షాపింగ్ రూములు వేలం వేయడం ద్వారా రూ. 3.20 లక్షలు ఆదాయం వచ్చినట్లు కడప ఆర్‌జేడీ రామాంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీకి సంబంధించి షాపింగ్ రూములు, గోడౌన్, హోటళ్లకు వేలం నిర్వహించారు. 5 సంవత్సరాల కాలానికి 18 షాపు రూములు, 3 గోడౌన్‌లు, ఒక క్యాంటిన్, మరో 2 చిన్నరూములకు వేలం పాట నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీలేరులో రైతుబజార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం తమ డివిజన్ పరిధిలో కడప, కర్నూల్, నంద్యాల, ఆదోని, గూడూరు ప్రాంతాల్లో రైతు బజార్లు బాగా నడుస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం త్యాగరాజ, మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు


రికార్డులు పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ శివయ్య

తంబళ్లపల్లె : నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఇన్‌చార్జ్ హౌసింగ్ పీడీ శివయ్య హెచ్చరించారు. శనివారం ఆయన డీఈ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఉద్యోగ పనితీరుపై ఆరా తీశారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ బిల్లులు కావనే అపోహలు తొలగించాలన్నారు. ఇందుకు నిధులు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో లబ్ధిదారులు తీసుకున్న సామగ్రి, అడ్వాన్స్ పేమెంట్, లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి వారికి బిల్లులు సత్వరం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తి చేసిన వారికి బిల్లులు జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. జేఈలు రోజు వారి ప్రగతి నివేదికలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో హౌసింగ్ డీఈ శ్రీహరిరావు, ఏఈ సుజాత ఉన్నారు.

ప్రభుత్వ పథకాలకు వలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్లు

మదనపల్లె : వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు వలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లని నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపీపీ రెడ్డెమ్మ అధ్యక్షతన స్థానిక జెడ్పీహైస్కూల్‌లో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో భాగంగా వలంటీర్లను సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులతో గౌరవించి, ప్రశంసాపత్రాలతో పాటుగా నగదుబహుమతిని అందజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చేందుకు తమ వంతు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, వెలుగుచంద్ర, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ పోతబోలునాగరాజ, ఆర్‌బీకే చైర్మన్ కత్తిరాజు, వైస్ ఎంపీపీలు నందినితాజ్, డిష్‌రమణ, ఎంపీడీఓ భానుప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైభవంగా గంధోత్సవం


దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం : స్థానిక ప్రాచీన సయ్యద్ ఖాజాపీర్ మస్తాన్‌వలి దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్థ రాత్రి గంధోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆఘా మొహియుద్దిన్, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కరీముల్లా హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, చదివింపులు నిర్వహించి, పూల చాదర్‌ను సమర్పించారు. ఉరుసు ఉత్సవంలో హిందు, ముస్లిం అనే భేదం లేకుండా యువత పాల్గొన్నారు. కార్యక్రమంలో కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, అబ్దుల్ కలీమ్, శ్రీధర్‌రాయల్, సందాని, షాహెద్, సాధిక్, మహబూబ్‌బాషా, అజీమ్, గౌస్, జబ్బార్, మతపెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అడవులను నిప్పు నుంచి కాపాడుదాం

- ఉద్దేశపూర్వకంగా అడవులను తగలబెడితే కఠిన చర్యలు
- మార్చి మొదటివారంలో నగరవనం ప్రారంభం
- సబ్ డీఎఫ్ఓ శ్రీనివాసులు


మాట్లాడుతున్న సబ్ డీఎఫ్ఓ శ్రీనివాసులు

మదనపల్లె : పచ్చదనంతో పరవశింపజేసే అడవులను కార్చిచ్చుకు బలిచేయడం తగదు. అడవులను నిప్పు నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని సబ్ డివిజన్ ఫారెస్ట్ అధికారి శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎఫ్ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ...మదనపల్లె సబ్ డివిజన్ పరిధిలో మదనపల్లె, పీలేరు, సానిపాయ, రాయచోటి అటవీప్రాంతాలు వస్తాయన్నారు. ఇటీవల కాలంలో మదనపల్లె ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటుండటం బాధాకరమన్నారు. అడవులకు నిప్పు పెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. దేశవ్యాప్తంగా అడవుల శాతం 33 శాతం ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 22 శాతం మాత్రమే ఉందన్నారు. అటవీ ప్రాంత సమీపంలోని పంటపొలాల్లోని వ్యర్థాలను రైతులు తగులబెట్టేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోవడం, పశువులు, గొర్రెల కాపరులు అడవుల్లోకి వెళ్లి జీవాలకు మేత కావాలని నిప్పు పెడుతున్నారన్నారు. కొంతమంది తెలిసో, తెలియక, ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టడం తదితర దుందుడుకు చర్యలతో అడవిని నమ్ముకుని జీవిస్తున్న జంతువులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అడవులకు నిప్పు పెట్టడంతో అటవీ ప్రాంతాల్లోని చెట్లు చిగురించకపోవడం, ఫలసాయం దక్కకపోవడం, జంతుజాలం నశించిపోవడం తదితర విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. అటవీ పరిసర ప్రాంత ప్రజలు అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. 1972 వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం అడవులు కాపాడటం మనందరి బాధ్యతన్నారు.

క్లుప్తంగా

ఉపాధి పనుల తనిఖీ

పెద్దతిప్పసముద్రం : మండలంలోని తుమ్మరకుంట పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ బ్రహ్మానందరెడ్డి శనివారం తనిఖీ చేశారు. పనులు చేసే ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించారా అని అడిగి తెలుసుకున్నారు. కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు.

నేడు బ్యాడ్మింటన్ టోర్నమెంట్

పీలేరురూరల్ : స్థానిక నాగిరెడ్డి కాలనీలోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం పురుషుల విభాగంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు, నిర్వాహకులు డాక్టర్ వి.రామ్మోహన్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు టోర్నమెంట్‌లో పాల్గొనాలని కోరారు. మొదటి బహుమతి రూ. 10 వేలు, ద్వితీయ బహుమతి రూ. 7 వేలు, తృతీయ బహుమతి రూ. 5 వేలు, చతుర్ధ బహుమతి రూ. 3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

లోక్ అదాలత్ విజయవంతం చేయండి


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కె. రవి

పీలేరు రూరల్ : మార్చి 9న నిర్వహించనున్న జాతీ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె. రవి అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులకు, పోలీసులకు జాతీయ లోక్ అదాలత్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గమన్నారు. ఇరువర్గాలను రాజీ కుదిర్చి ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేందుకి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతి, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కురబలకోట : కర్ణాటక మద్యం అక్రమంగా విక్రయిస్తున్న కురబలకోట బీసీ కాలనీకి చెందిన అమ్మాజీని ముదివేడు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి శనివారం అరెస్టు చేశారు. కర్ణాటకకు చెందిన 70 ప్యాకెట్ల మద్యం స్వాధీనం చేసుకుని నిందితురాలిని రిమాండుకు పంపినట్లు తెలిపారు

ఉచిత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

కురబలకోట : రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా కల్పిస్తారని, అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీపీ బి. దస్తగిరి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకటివ తరగతిలో ప్రవేశానికి సచివాలయాల ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

18 మంది బైండోవర్

బి.కొత్తకోట : అక్రమ మద్యం తరలింపు, సారా తయారీ, పేకాట జూదంలో పట్టుబడిన పాత కేసుల్లోని 18 మందిని బైండోవర్ చేసినట్లు సిఐ సూర్యనారాయణ శనివారం తెలిపారు. ఎన్నికల చర్యల్లో భాగంగా వీరిని బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపర్చి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేసినట్లు తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

ములకలచెరువు : పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి 9 మంది జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. మండలంలోని కాలువ పల్లె సమీపంలో పేకాట ఆడుతున్న శిబిరంపై తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. లక్ష నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా చిన్నా

బి.కొత్తకోట : బి.కొత్తకోటకు చెందిన దుమ్ము చిన్నా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నా 2008 నుంచి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

భక్తితోనే ముక్తి మార్గం

కలకడ : భక్తితోనే ముక్తికి మార్గమని ఎంపీపీ శ్రీదేవి, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. దైవభక్తితోపాటు విద్యాబుద్ధులు నేర్పి బడిని-గుడిని సామానంగా ముందుకు తీసుకెళుతున్న శ్రీనివాసులురెడ్డి, కుమిదినిదేవి ఇరువురు ఉపాధ్యాయవృత్తిలో రానిస్తూ అనేక మందికి భక్తిమార్గం చూపడం అభినందనీయమన్నారు. శనివారం మండలంలోని గంగాపురం పంచాయతీ ఏటిగడ్డన వెలసిన కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజులుగా ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు.

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

బి.కొత్తకోట : కర్ణాటక మద్యం విక్రయిస్తున్న మహిళను అరెస్ట్ చేసినట్లు ఏఎస్ఐ బొజ్జేనాయక్ శనివారం తెలిపారు. మండలంలోని సూరప్పవారిపల్లె పంచాయతీ యాలగిరివారిపల్లెకు చెందిన కే.నారాయణమ్మ (52) కర్ణాటకలో మద్యం కొనుగోలుచేసి ఇంటివద్ద విక్రయిస్తుండగా దాడిచేసి పట్టుకున్నామని తెలిపారు. 15 ప్యాకేట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శివమాల దీక్షలో ఎమ్మెల్యే


పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

తంబళ్లపల్లె : స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి శనివారం శివమాల ధరించారు. ఉదయం మల్లయ్యకొండకు వెళ్లారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లిరెడ్డి, పూజారి ఈశ్వరప్ప, మల్లికార్జున సంప్రదాయ బద్ధంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. స్వామివారికి పూజలు,అభిషేకాలతో మొక్కులు తీర్చుకున్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జేసీ ఫర్మాన్‌అహ్మద్‌కు సన్మానం


జేసీ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్‌ను పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె : జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను శనివారం మదనపల్లెకు చెందిన ప్రధాన మంత్రి కొత్త 15 పాయింట్ల కార్యక్రమం జిల్లా ముస్లిం మైనారిటీ ప్రతినిధి ఎస్.ఫిర్దోస్‌ఖాన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛాన్ని అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ముస్లిం, మైనారిటీలకు సంబంధించిన విద్య, వైద్యం, ఇతర పలు సామాజిక అంశాలు, సమస్యలపై చర్చించారు.

బీసీలకు చంద్రబాబు ద్రోహం


భాస్కర్‌నాయుడు

బి.కొత్తకోట : టీడీపీ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు చంద్రబాబు తీరని ద్రోహం చేశారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మనిగే భాస్కర్‌నాయుడు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోనూ, ప్రస్తుత అన్నమయ్య జిల్లాలో తంబళ్లపల్లెలో మాత్రమే బీసీ వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ మాత్రమే ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం కష్టనష్టాలకోర్చి పనిచేసిన శంకర్‌ను కాదని పార్టీ జెండా కూడా మోయని వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని నిలదీశారు. నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబును మించిన వాళ్లు లేరన్నారు. తంబళ్లపల్లెలో బీసీలు ఏకమై టీడీపీ అభ్యర్థిని ఓడించి బీసీల బలం నిరూపించాలని కోరారు.

గ్రామీణ విద్యార్థినికి గోల్డ్‌మెడల్


గోల్డ్‌మెడల్ స్వీకరిస్తున్న గాయిత్రిఆశ్రిత

కలకడ : గ్రామీణ ప్రాంతంలో ఉన్నత విద్యను పొంది అనిమల్‌హస్‌బెండరీలో ఢిల్లీ లోని ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్‌యూనివర్సిటీ 37 కాన్వగేషన్‌లో పీజీడీఎ డబ్ల్యూ లో గోల్డ్‌మెడల్‌ను గురిజాల గాయిత్రిఆశ్రిత సాధించింది. కలకడ మండలం కె.బాటవారిపల్లె గ్రామానికి చెందిన గంగాద్రినాయుడు-హైమావతి దంపతుల ప్రథమ కుమార్తె గాయిత్రిఆశ్రిత 1వ తరగతి నుంచి 10వతరగతి వరకు కె.బాటవారిపల్లెలో విద్యాభాసం కొనసాగించింది. వెటర్నరీ పీజీ విద్యను పూర్తి చేసి ఇందిరాగాంధీ నేషనల్ యూనివర్సిటీ నుంచి గోల్డ్‌మెడల్ సాధించడంపై గ్రామస్తులు, స్థానికులు అభినందనలు తెలిపారు.

మహమ్మద్‌ఖాన్ సేవలు ప్రశంసనీయం

మదనపల్లె సిటీ : ఉపాధ్యాయుడు, ఉర్దూ కవి పఠాన్ మహమ్మద్‌ఖాన్ సాహితీ సేవలు ప్రశంసనీయమని ఖాజాపీర్ మస్తాన్‌వల్లి దర్గా కమిటీ ప్రతినిధులు సందాని, మహమ్మద్‌గౌస్ అన్నారు. శనివారం స్థానిక దర్గాలో ఉరుసు ఉత్సవాలు జరిగాయి. మహోత్సవంలో ఆయన మహాప్రవక్త హజరత్ మహమ్మద్‌పై నాత్ కవితాగానం చేశారు. ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేస్తున్న మహమ్మద్‌ఖాన్ సాహితీ సేవలను ప్రశంసించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకోవాలి

పీలేరు రూరల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని చదువులో రాణించాలని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం స్థానిక టీటీడీ కల్యాణమండపంలో కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం గత ఏడాది ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిదానందరెడ్డి, కళాశాల డైరెక్టర్లు జనార్దన్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, వీఎస్ఎన్ కరస్పాండెంట్ మాధవి, సీఆర్‌పీ మురళీధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్యకర్తలతో సమావేశం

పీలేరు : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.